# మహబూబ్ నగర్ 'క్యాంప్'రాజకీయం

**అర్ధరాత్రి పోలీసులతో బెదిరింపులు... 3 బస్సులతో క్యాంప్‌లు : ఈదేనా..'సోయి' గల రాజకీయం.?.!**

నిజాలను నిర్భయంగా రాస్తున్న జర్నలిస్టులకు 'కామన్ సెన్స్', సోయి వుందా.? సోయి వుందా.? సిగ్గుపడాలి అంటూ విమర్శిస్తున్న నేతల తీరుపై "సోయి ఉన్న మీడియా" లోకం భగ్గుమంటోంది. ఫలితాలు రాగానే అభ్యర్థులను అర్ధరాత్రి బస్సుల్లో క్యాంప్‌లకు తరలించడం వెనుక ఉన్నది ఏ 'సోయి, ఏ సెన్స్'? అర్ధరాత్రి ఆనంద్ గౌడ్ రూమ్ నం 916 గదిలో పోలీసులతో రెక్కి నిర్వహించి, సోదాలు జరిపించి ఆయన్ను నిర్బంధించి, అభ్యర్థులు మహబూబ్ నగర్ చేరాక విడిపించడం ఏ రకమైన 'సోయి'కి నిదర్శనం అని జిల్లా ప్రజలు నిలదీస్తున్నారు. "ఆనంద్ గౌడ్ ను అరెస్ట్ చేయండి, ఎఫ్ఐఆర్ నమోదు చేయండి సీ ఐ గారు" అని పోలీసులకు పురమాయించిన ఆ 'పెద్ద మనిషి' ఎవరో ఓడిపోయిన ( కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓడించిన ) అభ్యర్థి ఇచ్చిన ఇంటర్వ్యూతో బట్టబయలైంది.

**డ్యామేజ్ కవర్ చేసేందుకు జర్నలిస్ట్ 'సంక్షేమ' నాటకాలు!**

ఆనంద్ గౌడ్ అరెస్ట్ వ్యవహారం జిల్లాలో పార్టీకి, కొందరు నేతలకు తీవ్రస్థాయిలో డ్యామేజ్ చేయడంతో, ఆ గండం నుంచి గట్టెక్కేందుకు ఇప్పుడు 'మీడియా మేనేజ్‌మెంట్' మొదలుపెట్టారు. క్యాంప్ కార్యాలయంలో నిత్యం పైరవీలు చేసే ఒక కోటరీని జర్నలిస్టుల 'పెద్దన్న'లుగా చిత్రించే ప్రయత్నం చేస్తున్నారు.

సంక్షేమ నిధి డ్రామా : జర్నలిస్టుల సంక్షేమ నిధి పేరిట కొత్త నాటకానికి తెరలేపారు. జర్నలిస్టులను బుట్టలో వేసుకుని 95శాతం మందిని 5 శాతాన్నీ కట్టడి చేసేందుకు, మేయర్ డిప్యూటీ మేయర్ ఎన్నికలో తాము చేసిన తప్పిదాలను, మైనారిటీ లకు జరిగిన వివక్షత,ఆనంద్ గౌడ్ గ్రాఫ్ ను తగ్గించే వార్తలను సృష్టించేందుకు అష్టకష్టాలు పడుతున్నారు.

**రివర్స్ అవుతున్న 'వైరస్' రాజకీయం!**

ఆనంద్ గౌడ్‌ను రాజకీయంగా తొక్కేయాలని చేస్తున్న ప్రతి ప్రయత్నం



ఇప్పుడు ఆయనకు మైలేజీని పెంచుతోంది. "కోట్లలో డబ్బులు పట్టుబడ్డాయి" అని ప్రచారం చేసిన నేతలు, ఆ డబ్బులు ఇప్పుడు ఎక్కడ ఉన్నాయో ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నారు. ఎంతగా డ్యామేజ్ చేయాలని చూసినా, అది ప్రజల్లో ఆనంద్ గౌడ్ పట్ల సానుభూతిని 'వైరస్'లా వ్యాపింపజేస్తోంది. నిశ్శబ్దం వెనుక తుపాను ఉందా? ప్రస్తుతానికి ఆనంద్ గౌడ్ మౌనంగా ఉన్నప్పటికీ, ఆయన చుట్టూ అల్లిన ఈ రాజకీయ చక్రబంధనాన్ని ఛేదించేందుకు భవిష్యత్తు కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. " శకుని రాజకీయాల"తో తాత్కాలికంగా గెలిచామని భావిస్తున్న నేతలకు, పాలమూరు ప్రజల మద్దతు ఎవరికి ఉందో త్వరలోనే తేలనుంది. ప్రజా పాలనలో శవాలను కుక్కలు పిక్కుతింటూన్నాయో అదే విదంగా "రూ.1200 కోట్ల రూపాయల పై డేగల కన్ను" అనే విషయం పై కూడా సోషల్ మీడియా చలోక్తులు వినిపిస్తున్నాయి...

# స్వచ్ఛమైన నీరు సరఫరా చేస్తా



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 03 (ప్రజా జ్యోతి)**

వేసవికాలంలోనీటి ఎద్దడి లేకుండా కృషి చేయడంతో పాటు స్వచ్ఛమైన త్రాగనీరు సరఫరా చేస్తానని అప్పిరెడ్డి పల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు నారాయణపేట మండల అప్పిరెడ్డి పల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్ కు శుభ్రం చేసి క్లోరినేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన పేద వారందరికీ మంజూరు చేసే విధంగా చూస్తామన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులుఅనిల్ కుమార్.శ్రీనివాస్. యువకులు మాణిక్యప్ప.హన్మంత్.విక్రమ్. బొక్క నరసింహ.అశోక్. పారిశుధ్య కార్మికులు.భగవంత్ . కృష్ణయ్య.పోతుల నరసింహ.తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాముని దహనం

**కొల్లాపూర్ మార్చి 3 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మున్సిపాలిటీ లోని పాత పోలీస్ స్టేషన్ సమీపం లో రైతు సంఘం ఆధ్వర్యం లో కొల్లాపూర్ పట్టణ ప్రజలు కాముని దహన కార్యక్రమం ను ఘనం గా మంగళవారం రోజు రాత్రి నిర్వహించుకున్నారు. కొల్లాపూర్ రైతు సంఘం అధ్యక్షుడు బరిగల రాముడు యాదవ్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కాముని దహన కార్యక్రమం లో కొల్లాపూర్ మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ అన్వర్ పాషా, అలాగే 16వ వార్డు కౌన్సిలర్ పెబ్బేటి శేఖర్ లు హాజరు కాగా కొల్లాపూర్ సింగిల్ విండో మాజి చైర్మన్ పెబ్బేటి కృష్ణయ్య, గౌడ సంఘం నాయకులు లచ్చ గౌడ్ మాలల చైతన్య సమితి నాయకులు మద్దెల రామదాసు, రిటైర్డ్ ఉపాధ్యాయులు బీజ్జ దేవదాసు, బిజ్జా రమేష్, కొల్లాపూర్ గ్రామపంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు ఎర్ర వెంకటస్వామి మేస్త్రి లు,రైతులు,రజక వృత్తిదారులు, వాల్మీకులు, కులాలకు మతాలకు అతీతం గా కామునికి పూజలు చేసి కొబ్బరికాయలు గుమ్మడికాయలు కొట్టి కాముని దహనము ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కొల్లాపూర్ పట్టణ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ ఔషధ గుణాలున్న మొక్కల చెట్ల కొమ్మలతో కాముని దహనము ను చేయ గా, అట్టి కాముడి దహన భస్మము ను పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో సేకరించి తమ పిల్లలకు ఏదైనా చర్మవ్యాధులు సోకితే ఆ భస్మమును రాస్తే తక్కువ అవుతుందనే నమ్మకం తో కాముని దహన భస్మము ను తీసుకొని వెళ్లారు.

## అనుమతుల్లేకుండా బ్లాస్టింగ్..!

పడ్డాయని, దీనివల్ల పంటలకు నష్టం వాటిల్లిందని శంకర్ ఫిర్యాదు చేశారు. స్థానిక రైతులు కూడా భయాందోళన వ్యక్తం చేస్తూ, ఇలాంటి చర్యలు ప్రాణాపాయం కలిగించే అవకాశముందని పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు సంబంధిత అధికార యంత్రాంగం ఏ ఎస్ ఆర్ క్రషర్‌పై దర్యాప్తు ప్రారంభించినట్లు వెల్లడించింది. బ్లాస్టింగ్‌కు అవసరమైన అనుమతులు తీసుకున్నారా? భద్రతా ప్రమాణాలు పాటించారా? అనే అంశాలపై విచారణ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. గ్రామస్తులు మాత్రం అనుమతులు లేకుండా జరుగుతున్న బ్లాస్టింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## ఉప సర్పంచ్ నిజం తండ్రి మరణం బాధాకరం

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**కల్వకుర్తి, మార్చ్ 3( ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ ఉప సర్పంచ్ నిజం తండ్రి నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత విషాదకరం.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యంతో కలిసి వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ అకాల మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఈ అకాల మరణం చాలా బాధాకరం. కుటుంబానికి మా పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలసాని కృష్ణ రెడ్డి, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కడల సంతోష్ మల్లేష్, నారాయణపూర్ మాజీ సర్పంచ్ అంజి నాయక్, వార్డు సభ్యులు ఆనంద్, బాలరాజు, మల్లేష్, నరేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు లింగం, రమేష్, కిషోర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





